92)లలిత/ ద్విజావంతి

ప॥ అవి యటు భావించినట్లాను । కవగొని యిందుకు గలగరు ఘనులు ॥

చ॥ అరయగ నేబదియక్షరములె పో । ధరలోపల నిందాస్తుతులు ।
సరి బురాణములు శాస్త్రవేదములు । యింపుగ పన్నియు నిండి పొడమె ॥

చ॥ వొక్కదేహమున నున్న యంగములు । పెక్కువిధములై బెరసినివి ।
చిక్కుల గొన్నిటి సిగుల దాతురు । యెక్కువయతులకు నిన్నియు సమము ॥

చ॥ అంతరాత్మలో నంతర్యామై । బంతుల దిరిగేటిబంధువులు ।
చింతింప నతడే శ్రీవేంకటేశ్వరు- । డింతకు గర్తని యెంతురు బుధులు ॥